క్లుప్తంగా

కమిటీ ఇన్‌చార్జ్‌గా వీరన్నయాదవ్



మహబూబాబాద్ రూరల్: ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ గా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్‌ను నియమించామని కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ శనివారం తెలిపారు.

ఆర్టీసీలో వ్యాసరచన పోటీలు

నెహ్రూసెంటర్: ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు తమ సలహాలు, సూచనలు అందించాలని ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పిల్లల నుంచి ఆర్టీసీ కోరుతుంది. ఈనేపథ్యంలో మహబూబాబాద్ డిపో పరిధిలో ఉన్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తుంది. డిపో ఉద్యోగుల పిల్లలకు ఆర్టీసీకి అందించే సలహాలు, సూచనలను ఏ4 సైజ్ పేపర్‌లో ఇంటి వద్దనే 4 పేజీలకు మించకుండా వ్యాసాలను రాసి వాటిని ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆర్టీసీ డీఎం కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. దీనిని పరిశీలించిన తరువాత ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేయనున్నారు.

అదనపు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి



గార్ల: గార్లలో అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. గార్లలో ఏకైక ఆధార్ కేంద్రం ఉండటం వలన ఆధార్‌కార్డును అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వచ్చిన ప్రజలు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో పెద్దవెంకటేశ్వర్లు, హరినాయక్, అంబటి వీరస్వామి, లోకేశ్వరరావు, సత్యం, రామకృష్ణ, వీరభద్రం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి

గార్ల: విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతిచెందిన సంఘటన శనివారం గండి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలావున్నాయి. గార్ల గ్రామ పంచాయతీ గండి గ్రామానికి చెందిన గద్దం కన్నయ్య రోజు మాదిరిగానే గేదెలను మేతకు విడిచిపెట్టాడు. మేత మేసుకుంటూ తెగిపడిన విద్యుత్ తీగలకు తాకడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెల విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని రైతు కన్నయ్య పేర్కొన్నారు.

చెరువు కట్ట పనుల్లో నాణ్యతా లోపం



దంతాలపల్లి: మండల కేంద్రంలోని చిన్నచెరువుకట్ట మరమ్మతులు, రోడ్డుపనులు నాణ్యతా లోపంతో చేస్తున్న కాంట్రాక్టు, సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి కోతకు గురైన చిన్న చెరువు కట్టను శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సందెల శ్రీనువాస్, మండల ప్రధాన కార్యదర్శి సాయి, ప్రవీణ్, చిన్న మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

22న కౌన్సెలింగ్

కురవి: జయశంకర్‌భూపాలపల్లి, మహబూబాబాద్ రీజియన్‌లలో గిరిజన గురుకులాల కళాశాలలు కురవి, సీరోలు, బయ్యారం, గూడూరు, మహబూబాబాద్, కొత్తగూడ 2024–2025 విద్యాసంవత్సరంలో సీబీఎస్ఈ సిలబస్‌తో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు మిగిలిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఈనెల 22వ తేదీన కురవి ఈఎంఆర్‌ఎస్‌లో కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు సీరోలు కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.చైతన్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, దరఖాస్తు చేసుకోని విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. ఎస్సెస్సీ మెమో, స్టడీ, టీసీ, కులం, ఆదాయం, నివాసం అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డుతో రావాలని తెలిపారు. కౌన్సెలింగ్ ఉదయం 10 గంటలకు మొదలు అవుతుందని వివరించారు.

వాసవీమాత జయంతి వేడుకలు



మహబూబాబాద్ రూరల్: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



గార్ల: సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



కురవి: అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

మహబూబాబాద్ రూరల్: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని శ్రీవాసవీ దేవాలయంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాముల దుర్గాప్రసాద్ అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు చౌడవరపు మోహన్ రావు, మంజువాణి, యిమ్మడి రవికుమార్, గీతారాణి, సోమా చంద్రకళ, చౌడవరపు సుధీర్, సుజాత, చౌడవరపు ప్రమోద్, మాధవి, చౌడవరపు శ్రీనివాస్, శ్రీరంగం కిషోర్, సుభాషిణి పాల్గొన్నారు.

గార్ల: వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను శనివారం స్థానిక వర్తకసంఘం భవనంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, అత్తులూరి సత్యం, రాంబాబు, శ్రీనివాస్, వేణుగోపాల్, కనకశేఖరం, వేమిశెట్టి శ్రీనివాస్, రంగారావు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోదుమూరి వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీనివాస్, వేమిశెట్టి సంతోష్‌కుమార్, కర్నాటి మల్లికార్జున్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని శ్రీసీతారామమందిరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓలం సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన పూజాకార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు, ఎస్ఆర్ఆర్ మిత్రమండలి అధ్యక్షుడు మంచన శ్రీనివాస్, శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చిల్లంచర్ల సతీష్, బచ్చు పరమేశ్వర్, వోలం మురళీ పాల్గొన్నారు.

మరమ్మతు పనులు పూర్తి చేయాలి

నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే లోపు పాఠశాలల మరమ్మతు పనులు వంద శాతం పూర్తి కావాలని ఎంపీడీఓ బాలరాజు, ఎంఈఓ రాము, డీఈఈ రాజేంద్రాలు నిర్వాహకులకు సూచించారు. మండలంలోని పడమటి గడ్డ తండా, దూప తండా, కొత్తూరు తండా, ఎర్రబెల్లిగూడెం, కాచికల్, మునిగలవీడు, మదనతుర్తి తదితర గ్రామాల్లోని ప్రభుత్వం పాఠశాలలను శనివారం సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఈ రాజు, సుధాకర్, కవిత తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు: పనులను పరిశీలిస్తున్న అధికారులు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

కొత్తగూడ: అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయించాలని ఎంఈఓ శ్రీదేవి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని గోపాలపురం, మాసంపల్లి, కొత్తగుంపు, వీరంపేట, కార్లాయి పాఠశాలల పనులను పరిశీలించారు. ఇంకా పనులు ప్రారంభం కాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెలాఖరు వరకు పనులు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. ఆమె వెంట ఉపాధ్యాయులు తిరుపతి, విజయ్, ఎల్లయ్య, వీరస్వామి ఉన్నారు.

ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం



ఆందోళన చేస్తున్న తండావాసులు

మరిపెడ రూరల్: ఉపాధి హామీ పనులకు వెళ్లకున్న వారి అకౌంట్‌లో వేల రూపాయలు వేస్తూ ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మండలంలోని లూనావత్‌తండా గిరిజనులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ భవనం ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. లూనావత్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు రాని వారికి వేల రూపాయలు అకౌంట్‌లో జమచేశారని ఆరోపించారు. అదేవిధంగా హైదరాబాద్‌లో చదువుకుంటున్న వారికి, వివాహం అయి అత్తారింటికి వెళ్లిన మహిళలకు కూడా ఉపాధి కూలి డబ్బులు వేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మరిపెడ ఎంపీడీఓ రేవతికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ ఆందోళనలో లూనావత్ వెంకన్న, భిక్షం, భద్రు, లక్ష్మణ్, చందులాల్, సైదులు, రెడ్డి, లక్‌పతి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మహబూబాబాద్ రూరల్: బోర్డులను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖరప్రసాద్



పెద్దవంగర: మాట్లాడుతున్న జడ్జి సరిత


మహబూబాబాద్ రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీడ కోసమా అని ముద్రించిన బోర్డులను చంద్రశేఖరప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం వాటిని జిల్లా కోర్టు ఆవరణలోని చెట్లకు అంటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరప్రసాద్ మాట్లాడుతూ.. చెట్లను పెంచకుంటే గ్లోబల్ వార్మింగ్ ఎక్కువ అవుతుందని తెలి పారు. మొక్కల్ని నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని ఇనుప పలకలను ఏర్పాటు చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేపడుతున్న అనేక సృజనాత్మక సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశబోయిన వెంకటస్వామి, గవర్నమెంట్ ప్లీడర్ కొంపల్లి వెంకటయ్య, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ భువనగిరి ఆనంద్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు దాసరి నాగేశ్వరరావు, వల్లాపు యాదగిరి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

పెద్దవంగర: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు వడ్డెకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజు, ఎస్సై మహేష్‌తో కలసి అవగాహన కల్పించారు. సమాజంలో ఒకసారి నేరస్తుడిగా ముద్ర పడితే తొలగించుకోలేరని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచే మంచి నడవడికవైపు దృష్టి మళ్లించేలా జాగ్రత్త పడాలన్నారు. లోక్ అదాలత్‌లను వినియోగించుకుని కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై కఠిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. స్థానికుల సందేహాలను నివృత్తి చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ, కమిటీ మెంబర్ వెంకన్న, ప్రమోద్, స్థానికులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ లక్ష్మీ పాల్గొన్నారు.



కేసముద్రం: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, తదితరులు

పెద్దవంగర: మండల కేంద్రంతో పాటు ఉప్పరగూడెం గ్రామంలో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో దుంపల సమ్మయ్య, నవమోహన చారి, నరేంద్ర చారి, సోమాచారి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్యదర్శులకు గాయాలు

మరిపెడ/మరిపెడ రూరల్: విధులు ముగించుకుని వస్తున్న ఇద్దరు కార్యదర్శులకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మహబూబాబాద్–సూర్యాపేట 365 జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని చిల్లంచర్ల, వీరారం గ్రామాల కార్యదర్శి నూతక్కి రామకృష్ణ, అజ్మీరతండా గ్రామ కార్యదర్శిగా రామోజీ విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు విధులు ముగించుకొని ఒకే బైక్‌పై మండల కేంద్రానికి వస్తున్నారు. సూర్యాపేట వైపుగా వెళ్తున్న గుర్తు తెలియని కారు బైక్‌ను ఎదురుగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో సంఘటనలో రామకృష్ణ కాలు, చేయి విరగాయి. గుగులోతు రామోజీ భుజానికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పరిహారం అందించాలి

కేసముద్రం: మండలంలో అకాలవర్షాలతో నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు.

వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

గార్ల: రైల్వే మూడో లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రైల్వేశాఖ వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు గౌని భద్రయ్య మాట్లాడారు. మద్దివంచ రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనంబర్ 116లోని వ్యవసాయ భూములను మా తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్నామన్నారు. ఇట్టి భూముల నుంచి రైల్వే 3వ లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని, లేనియెడల పనులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రవీందర్‌కు అందజేశారు. ధర్నాలో భూనిర్వాసితులు మారుతి శ్రీరాములు, లక్కం వెంకన్న, సబావట్ లచ్చు, గౌడి మంగయ్య, జయమ్మ, వెంకటేశ్వర్లు, భిక్షం, రంగారావు, నాగేశ్వరరావు, లక్ష్మిప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న భూనిర్వాసితులు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో సత్తాచాటాలి



ఓటరు లిస్టు అందజేస్తున్న భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజవర్గ శాసనమండలి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించేలా మేధావులు, యువత పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావుల కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై పట్టభద్రులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సమ్మయ్యగౌడ్, సురేష్ నాయుడు, జమీల్, ప్రభాకర్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఈఏపీ సెట్‌లో ఏకలవ్య విద్యార్థినుల ప్రతిభ



ఎల్.గాయత్రి



పి.రేణుక

కురవి: తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాలు శనివారం విడుదల కాగా కురవి, సీరోలు మండల కేంద్రాల్లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్/కాలేజీ విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ మార్త సంతోష్, ఎస్.చైతన్య తెలిపారు. సీరోలు కాలేజికి చెందిన ఎల్.గాయత్రి (8936వ ర్యాంకు) అగ్రికల్చర్ అండ్ మెడిసిన్ విభాగంలో ర్యాంకు సాధించింది. ఇంజనీరింగ్ విభాగంలో ఇదే కాలేజికి చెందిన పి.రేణుక(25643 ర్యాంకు), ఎస్.రశ్మిత(45662 ర్యాంకు) సాధించినట్లు తెలిపారు. కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంజనీరింగ్ విభాగంలో 29 మంది, మెడిసిన్, అగ్రికల్చర్ విభాగంలో 28 మంది విద్యార్థినులు ఈఏపీ సెట్ పరీక్ష రాయగా అందరు ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ మార్త సంతోష్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో సీహెచ్.హర్షిత(17278 ర్యాంకు), ఫార్మసీ విభాగంలో ఇ.చాందిని(23392 ర్యాంకు) సాధించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నెహ్రూసెంటర్: విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా పట్టణంలోని కొత్త బజారులో నేడు ఆదివారం ఉదయం 6.30గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ నవ్య శనివారం తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కంకరబోర్డు, సిగ్నల్ కాలనీ, ఇందిరానగర్, బ్యాంక్ కాలనీ, కృష్ణ కాలనీ, జగన్ కాలనీ, పాత కలెక్టరేట్ ఏరియా, ఫాతిమా స్కూల్ ఏరియా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

గార్ల: అకాల వర్షాలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి దోమల స్వైరవిహారంతో అంటువ్యాధుల బారిన పడ్డ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ శనివారం చేశాడు.

సౌకర్యాలు కల్పించాలి

కేసముద్రం: ఉపాధి హామీ పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం, అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో అనేక కారణాలతో మృతి చెందుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పేదల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. శనివారం మండలంలోని అరిపిరాల, కాళిగూడెంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు బియ్యం, కొంత నగదును అందించి చేయూతనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చెవిటి సధాకర్, తోట అశోక్, పరుశరాం, తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన బొలేరో

కురవి: లారీని వెనుక నుంచి వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టిన సంఘటన సీరోలు మండలం చింతపల్లి గ్రామంలోని బొడ్రాయి సెంటర్ వద్ద 365 జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహబూబాబాద్ నుంచి లారీపై(ట్రాలీ) జేసీబీని తీసుకుని మరిపెడ మండలంలోని ఎర్జర్ల గ్రామానికి వెళ్తుండగా చింతపల్లి గ్రామ బొడ్రాయి నుంచి ఎర్జర్లకు వెళ్లే మూలమలుపు వద్ద మళ్లిస్తుండగా అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న బొలేరో వాహనం లారీని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు.

బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయం

మరిపెడ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల డోర్నకల్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కొండాపురం జగన్ అన్నారు. మరిపెడలో జరిగిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ వెంకటరెడ్డి, రావు, వెంకట్, నారాయణరెడ్డి, బీరప్ప, వెంకన్న, పెంటయ్య, భరత్, గణేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని మర్రితండా జీపీకు చెందిన వాంకుడోతు రాజు అనే రేషన్ డీలర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు శనివారం రేషన్‌డీలర్‌ల సహకారంతో జమచేసిన రూ.21వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందించినట్లు సంఘం మండల అధ్యక్షుడు గొర్రె వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో డీలర్లు మహమ్మద్‌అలీ, సట్ల రజితశ్రీనివాస్, రవి, యాకయ్య, వీరమ్మ పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన తండావాసి

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండాజీపీ శివారు మూలస్తంభంతండా ప్రధాన రహదారిపై పలు చోట్ల గుంతలు పడటంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈమేరకు స్పందించిన తండాకు చెందిన కేసముద్రం సొసైటీ డైరెక్టర్ గుగులోతు రాంజీనాయక్, తన కుటుంబ సభ్యులు కలసి, గుంతలను మట్టితో పూడ్చి సేవను చాటుకున్నారు.

సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు

నెల్లికుదురు: రైతులకు సబ్సిడీపై జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ నెలకుర్తి రవిందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో శనివారం విత్తనాలను రైతులకు అందించారు. రైతులు తమ భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకొచ్చి మండలంలోని రైతు సేవాకేంద్రాలు, సహకారం సంఘంలో పొందాలని కోరారు.

వేంకటేశ్వరస్వామి ఊరేగింపు

గార్ల: మండలంలోని ఒంటిగుడిసె గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం శనివారం గార్లలో స్వామివారి ఊరేగింపును భక్తులు ఘనంగా నిర్వహించారు.

వ్యక్తిపై కర్రలతో దాడి.. కేసు నమోదు

గార్ల: ఓ వ్యక్తిపై కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన 8మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శనివారం తెలిపారు. వివరాలిలావున్నాయి. మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన పిట్టల సైదులు అనే వ్యక్తిపై పాతకక్షలను దృష్టిలో ఉంచుకొని అదే గ్రామానికి చెందిన 8 మంది కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి తండ్రి ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన రాజుతోపాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

పరామర్శ

పెద్దవంగర: విద్యుత్ ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన విలేకరి తాళ్లపల్లి నవీన్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు నెమరుగొమ్ముల శైలారావు శనివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వీరా రెడ్డి, చట్టు యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

పంబారట్టు స్టేజీ నిర్మాణానికి శంకుస్థాపన

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ పెద్దచెరువులో పంబారట్టు పూజా కార్యక్రమానికిగాను కేసముద్రం విలేజ్ మిల్లర్ల సహకారంతో చేపట్టే స్టేజీ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విష్ణునారాయణపాట్టి, రఘుఆచార్యులు, యాకుబ్‌రెడ్డి, నాగేశ్వరాచారి, చంద్రశేఖర్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, నర్సింహారెడి పాల్గొన్నారు.

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

బయ్యారం: పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ పార్లమెంట్ వ్యవస్థా ప్రముఖ్ వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బయ్యారంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నరేష్‌యాదవ్, మండల ఇన్‌చార్జ్ జశ్వంత్ ఠాకూర్, నాయకులు శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



బయ్యారం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శనివారం బయ్యారంలోని వీబీటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మరిపెడ రూరల్: తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గుండగాని వేణు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొడ్డు వెంకన్న, మహేష్‌రెడ్డి, తవిసి రాజు, రాజేశ్వరి, కల్పగిరి సుమన్, ఉల్లోజు శ్రీలత, ఎలెత్తి అనిల్ పాల్గొన్నారు.

డోర్నకల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరంసోత్ జగదీష్ కోరారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో శనివారం ఆయన మాట్లాడారు.